# AIIMS Bibinagar inaugurates an Occupational Therapy Unit at the Early Intervention Centre.



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
25 ఆగష్టు 2026

## ఏయిమ్స్ లో ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లు ప్రారంభం

**బీబీనగర్ (జనంసాక్షి) :**

బీబీనగర్‌లోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్ ( పి ఎమ్ ఆర్ ) విభాగంలో ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లను సోమవారం ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్ ప్రారంభించారు. ఈ యూనిట్ల ద్వారా ఆటిజం, సెరెబ్రల్ పాల్సీతో పాటు ఇతర అభివృద్ధి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ప్రత్యేక పునరావాస చికిత్సలను అందించనున్నట్లు డైరెక్టర్ తెలిపారు. స్ట్రోక్, ఇతర నాడీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు కూడా సమగ్ర పునరావాస చికిత్స అందించనున్నట్లు సెన్సరీ ఇంటిగ్రేషన్, చేతి కదలికలు, సూక్ష్మ కదలికల నైపుణ్యాలు, రోజువారీ కార్యకలాపాలు నిర్వహించే సామర్థ్యం, స్వతంత్ర జీవన నైపుణ్యాలను మెరుగు పరచడంపై ఈ యూనిట్లు ప్రత్యేకంగా దృష్టి సారిస్తాయని తెలిపారు. రోగుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర, రోగి కేంద్రిత పునరావాస సేవలను అందించడంలో ఈ యూనిట్ల ప్రారంభం కీలక ముందడుగుగా ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు రోజువారీ కార్యకలాపాలను స్వతంత్రంగా నిర్వహించే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. మహేశ్వర్ లక్కిరెడ్డి, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. పట్నాయక్, ఈఎన్‌టీ విభాగాధిపతి డా. శ్రీకృష్ణ, అసోసియేట్ డీన్ డా. గోవింద్‌తో పాటు ఇతర అసోసియేట్ డీన్లు హాజరయ్యారు.

సాక్షి

## ఎయిమ్స్‌లో 'ఆక్యుపేషనల్ థెరపీ' సేవలు ప్రారంభం



ఆక్యుపేషనల్ థెరపీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్

భువనగిరి (బీబీనగర్): బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలోని ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లను హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అమితా అగర్వాల్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ వంటి రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలకు, పక్షవాతం, నాడీ సంబంధ రుగ్మతలున్న రోగులకు ఈ యూనిట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎయిమ్స్ వైద్యు మహేశ్వర్, డాక్టర్ లక్కీరెడ్డి, డాక్టర్ పట్నాయ డాక్టర్ కృష్ణ, డాక్టర్ ఎ.ఎస్. గోవింద్ పాల్గొన్నారు

25/08/2026 | Yadadri District | Page : 8
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## ఎయిమ్స్‌లో ఆక్యుపేషనల్ థెరపీ ప్రారంభం



రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్

బీబీనగర్, న్యూస్‌టుడే: రోగుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర సేవలు అందించడమే లక్ష్యమని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్ తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్ (పీఎంఆర్) విభాగానికి చెందిన ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లను సోమవారం ప్రారంభించారు. ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ, ఇతర రుగ్మతలతో బాధపడుతున్న చిన్నారులకు ప్రత్యేక థెరపీ అందిస్తారని వెల్లడించారు. స్ట్రోక్, ఇతర న్యూరాలాజికల్ సమస్యలతో బాధపడుతున్న రోగులకు పునరావాస సేవలు అందిస్తామన్నారు. సెన్సరీ ఇంటిగ్రేషన్, చేతి కదలికలు, సూక్ష్మ కదలికల సామర్థ్యం, రోజువారీ పనులు స్వతంత్రంగా చేసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ పట్నాయక్, ఈఎన్‌టీ విభాగాధిపతి డాక్టర్ శ్రీకృష్ణ, అసోసియేట్ డీన్ డాక్టర్ గోవింద్ పాల్గొన్నారు.

Date : 25/08/2026 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01

వార్త

25 Aug 2026 - Page 9

# ఎయిమ్స్ లో ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లు ప్రారంభం

*బీబీనగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త:*

ఎయిమ్స్ బీబీనగర్‌లోని శారీరక వైద్యం, పునరావాస విభాగానికి చెందిన ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లు సోమవారం విజయవంతంగా ప్రారంభమయ్యాయి. ఈ యూనిట్ల ద్వారా ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ తదితర అభివృద్ధి సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్న చిన్నారులతో పాటు, స్ట్రోక్ ఇతర నాడీ సంబంధిత సమస్యలు ఉన్న రోగులకు ప్రత్యేక పునరావాస సేవలు అందుబాటులోకి రానున్నాయి.ఈ సందర్భంగా సెన్స రీ ఇంటిగ్రేషన్, పై అవయవాల పనితీరు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, క్రియాత్మక కార్యకలాపాలు, అలాగే దైనందిన జీవితంలో రోగుల స్వాతంత్ర్యాన్ని పెంపొందించే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు అధికారులు తెలిపారు. రోగుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర, రోగికేంద్రీకృత పునరావాస సేవలను అందించడం ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఈ యూనిట్లు కీలక పాత్ర పోషించనున్నాయి.యూనిట్ల ప్రారంభ కార్యక్రమంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. అమిత అగర్వాల్, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహేశ్వర్ లక్కిరెడ్డి, హెచ్ఓడీ పీడియాట్రిక్స్ డాక్టర్ పట్నాయక్ డా. శ్రీకృష్ణ, హెచ్ఓడీ ఈఎన్‌టీ,డా. గోవింద్, అసోసియేట్ డీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ విభాగాల అభివృద్ధికి సమక్షం, ప్రోత్సాహం, నిరంతర సహకారం అందించిన ఉన్నతాధికారులకు శారీరక వైద్యం మరియు పునరావాస విభాగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



నమస్తే తెలంగాణ

# చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఆక్యుపేషనల్ థెరపీ

బీబీనగర్, ఆగస్టు 24 : చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఆక్యుపేషనల్ థెరపీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఏయిమ్స్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్ తెలిపారు. ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ, ఇతర అభివృద్ధి లోపాలతో బాధపడుతున్న చిన్నారులకు ప్రత్యేక పునరావాస సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎయిమ్స్ బీబీనగర్‌లోని ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్ విభాగంలో ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లను సోమవారం ఆమె ప్రారంభించారు. ఆటిజం, సెరెబ్రల్ పాల్సీతో పాటు ఇతర అభివృద్ధి లోపాలున్న చిన్నారులు, స్ట్రోక్, ఇతర నరాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ యూనిట్ల ద్వారా ప్రత్యేక పునరావాస చికిత్సలు అందించనున్నారు. సెన్సరీ ఇంటిగ్రేషన్, చేతి కదలికలు, సూక్ష్మ కండరాల పనితీరు, రోజువారీ కార్యకలాపాలు, స్వతంత్రంగా జీవించే సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా చికిత్స అందించనున్నారు. రోగుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర పునరావాస సేవలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు, స్వయం ఆధారిత మెరుగుపడుతుందని వైద్యులు తెలిపారు.



ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లను ప్రారంభించిన ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్

ఆంధ్రప్రభ
Estd. 1938
Scan to Read Full Paper

# చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఆక్యుపేషనల్ థెరపీ

◆ ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ బాధితులకు ప్రత్యేక సేవలు



వివరాలు తెలుసుకుంటున్న డైరెక్టర్



ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్

బీబీనగర్, ఆగష్టు 24 (ఆంధ్రప్రభ) : చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఆక్యుపేషనల్ థెరపీ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఏయిమ్స్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్ తెలిపారు. ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ, ఇతర అభివృద్ధి లోపాలతో బాధపడు తున్న చిన్నారులకు ప్రత్యేక పునరావాస సేవలు అందిం చనున్నట్లు పేర్కొన్నారు. ఏయిమ్స్ బీబీనగర్‌లోని ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్ (పీఎంఆర్) విభాగంలో ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లను సోమవారం ప్రారంభించారు. ఆటిజం, సెరెబ్రల్ పాల్సీతో పాటు ఇతర అభివృద్ధి లోపాలున్న చిన్నారులు, స్ట్రోక్, ఇతర నరాల సంబంధిత సమస్యల తో బాధపడుతున్న వారికి ఈ యూనిట్ల ద్వారా ప్రత్యేక పునరావాస చికిత్సలు అందించనున్నారు. సెన్సరీ ఇంటిగ్రేషన్, చేతి కదలికలు, సూక్ష్మ కండరాల పనితీరు, రోజువారీ కార్యకలాపాలు, స్వతంత్రంగా జీవించే సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా చికిత్స అందించను న్నారు. రోగుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర పున రావాస సేవలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు, స్వయం ఆధారితత మెరుగుపడుతుం దని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, పీడియాట్రిక్స్ హెచ్‌వోడీ డాక్టర్ పట్నాయక్, ఈఎన్‌టీ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీకృష్ణ, అసోసియేట్ డీన్ డాక్టర్ గోవింద్, ఇతర అసోసియేట్ డీన్లు పాల్గొన్నారు.

**2026-08-25 | Nalgonda | Page 8**

Source: epaper.prabhanews.com

www.manatelangana.news
మన తెలంగాణ

# ఎయిమ్స్‌లో ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్ యూనిట్లు ప్రారంభం



మన తెలంగాణ/బీబీనగర్ : బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఫిజికల్ మెడి సిన్ అండ్ రిహాబిలిటేషన్ (PMR) విభాగంలో ఆక్యుపేషనల్ థెరపీ,సెన్సరీ ఇంటిగ్రేషన్ యూని ట్లను సోమవారం ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్ ప్రారంభించారు.ఈ యూనిట్ల ద్వారా ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ తో పాటు ఇతర సమస్యలతో బాధపడుతున్న చిన్నారులలో స్ట్రోక్, ఇతర నాడీ సంబంధిత సమస్యలు ఉన్న రోగులకు ప్రత్యేక పునరావాస సేవలు అందించను న్నారు. సెన్సరీ ఇంటిగ్రేషన్, చేతి కదలికలు, సూక్ష్మ కదలికల సామర్థ్యం, దైనందిన కార్యకలా పాలు, స్వతంత్ర జీవన నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ యూనిట్ల ఏర్పాటుతో రోగులకు సమగ్ర, రోగి కేంద్రిత పునరావాస సేవలు అందుబాటులోకి రావడంతో పాటు వారి జీవన ప్రమాణాలు, స్వయం ఆధారితత మెరుగుపడనున్నాయి.యూనిట్ల ఏర్పా టుకు ప్రోత్సాహం, సహకారం అందించిన వారందరికీ PMR విభాగం కృతజ్ఞతలు తెలి పింది.ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. మహేశ్వర్ లక్కిరెడ్డి, పీడి యాట్రిక్స్ విభాగాధిపతి డా. పట్నాయక్,ఈఎన్‌టీ విభాగాధిపతి డా. శ్రీకృష్ణ, అసోసియేట్ డీన్ డా. గోవింద్‌తో పాటు ఇతర అసోసియేట్ డీన్లు తదితరులు పాల్గొన్నారు